## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:242 | బుధవారం ఏప్రిల్ 1, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ట్రంప్ చితిమంటల్లో ప్రపంచం విలవిల



పశ్చిమాసియా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో అంతుచిక్కడం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్నా అగ్రరాజ్యం అమెరికా పట్టించుకోవడం లేదు. అమెరికా షరతులకు లొంగేది లేదని ఇరాన్ కరాఖండిగా చెప్పడంతో ఎటు వెళుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి ఇలాగే ఉంటే పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచంలో తలెత్తే ఆర్థిక సమస్యల గురించి చర్చ మొదలైంది. నెల రోజులు దాటిన యుద్ధంతో చమురు నుంచి ఆహారం వరకు ప్రభావితం అవుతున్నాయి. అమెరికాకు మంగళవారం నాటి వరకు 36 బిలియన్ డాలర్లకు పైగా నష్టం జరిగింది. ప్రతి సెకనుకు 11,574 డాలర్లు ఖర్చు అవుతున్నాయి. ట్రంప్‌కు వ్యతిరేకంగా అమెరికాలో గడచిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు అక్కడి కార్మికవర్గం ప్రదర్శనలు చేశారు. ఎవరినైనా అదుపులోకి తెచ్చుకోవాలంటే అంతర్జాతీయ సూత్రాలను పక్కన పెట్టు, జనం మీద బాంబులు వేసి చంపు, దేశాలను నాశనం చేయి,

2లో..

## కాంగ్రెస్ 'యువరాజు'కు వందోసారి కూడా ఓటమి తప్పదు: ప్రధాని మోదీ



అస్సాంలో భాజపా మూడోసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

2లో..

## ఏపీకి శాశ్వత రాజధానిగా అమరావతి:

### ఎంపీ పురందేశ్వరి



2లో..

## రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

- 5లక్షలు ఇచ్చామని చెప్పి 15లక్షలు తొలగించే కుట్ర
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత



రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు.

2లో..

## మోదీ, పినరయి విజయన్‌కు తేడా లేదు: సీఎం రేవంత్

తిరువనంతపురం: ప్రధాని మోదీ, కేరళ సీఎం పినరయి విజయన్‌కు తేడా ఏమీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేరళ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముట్టతారలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు.
"కేరళ ప్రజలు తెలివైనవారు, విద్యావంతులు. ఇక్కడి ప్రజలు మతతత్వ శక్తులను అనుమతించరు. అలాంటి వారు అధికారంలోకి రాకుండా లక్ష్మణరేఖ గీశారు. కేరళకు భవిష్యత్తు లేకుండా చేయాలని మోదీ, పినరయి విజయన్ చూస్తున్నారు. కేరళలో కాంగ్రెస్ మిత్రపక్షాలు గెలవకూడదని ప్రయత్నిస్తున్నారు. భాజపా ఓటు బ్యాంకు పినరయికి బదిలీ అయ్యేలా చేస్తున్నారు. ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలి" అని రేవంత్ కోరారు.



## ఇది అమరావతి విజయం..

### ఏపీ అభివృద్ధిని ఆపలేరు: నారా లోకేశ్



అమరావతి: అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. 'నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌– నా రాజధాని అమరావతి' అని ఐదు కోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే చరిత్రాత్మక రోజుకు పార్లమెంటు వేదిక కావడం సంతోషంగా ఉందని చెప్పారు.

2లో..

## నేటి నుంచి భూభారతి అమలు

- ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



మిగతాది 2లో

## పులి సంచరిస్తోందని తెలియక..

### చిక్కుకున్న 50 మంది సందర్శకులు


ప్రతీకాత్మక చిత్రం

2లో..

## అమరావతి బిల్లుకు లోక్‌సభలో ఆమోదం..

### స్వాగతించిన మంత్రి పొన్నం



- ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు.. లోక్‌సభలో ఆమోదం పొందడాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు.

2లో..

## కాజీపేట కేంద్రంగా నూతన రైల్వే డివిజన్ ఇవ్వాలి.



కేంద్రమంత్రికి కేటీఆర్ లేఖ

2లో..

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికమైన ఆహారాన్ని అందించాలి



### సర్పంచ్ వడ్లూరి లక్ష్మీ

**చొప్పదండి (జనసముద్రం న్యూస్):**
గర్భిణీ స్త్రీలకు పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని సర్పంచ్ వడ్లూరి లక్ష్మీ భూమయ్యలు అన్నారు. మండలంలోని అర్నకొండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో విహెచ్ఎన్డివై, ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వడ్లూరి లక్ష్మీ-భూమయ్య లు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పోషకాహార పదార్థాలను సక్రమంగా అందించాలని సూచించారు. ఈ సందర్భంగా తక్కువ బరువు ఉన్న పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లక్ష్మి, ఆశా కార్యకర్తలు పద్మ, రాజమణి, వివోలు తారా, రమ పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి ఆరుగురు పట్టివేత... నగదు,వాహనాలు స్వాధీనం



**చింతపల్లి, ఏప్రిల్ 1: జనసముద్రం న్యూస్ ప్రతినిధి**
చింతపల్లి మండలంలోని కుర్మెడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించి ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నారు.
పోలీసులకు అందిన సమాచారం మేరకు బుధవారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి తన సిబ్బందితో కలిసి దాడి చేపట్టారు. ఈ సందర్భంగా పేకాటలో పాల్గొంటున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ.16,100 నగదు, నాలుగు మోటార్ సైకిళ్లు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## రూ.100 కోట్ల స్థలాన్ని కాపాడిన హైడ్రా

హైదరాబాద్: నగరం శివారు మైలార్‌దేవ్‌పల్లి పరిధిలో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. శాస్త్రిపురంలోని హుడా లేఅవుట్ స్థలంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. రూ.100 కోట్ల విలువైన 188 ఎకరాల క్రీడా మైదానం స్థలాన్ని హైడ్రా కాపాడింది. నిర్మాణ దశలో ఉన్న జీ ప్లస్ 3 అంతస్తుల 5 భవనాలను తొలగించింది. కబ్జాదారులకు జీహెచ్ఎంసీ గతంలో పలుమార్లు నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలో స్థానికులు ఫిర్యాదు చేయడంతో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది కూల్చివేశారు.

## రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

మొదటిపేజీ తరువాయి
ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఏపీకి శాశ్వత రాజధానిగా అమరావతి:

మొదటిపేజీ తరువాయి
దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని భాజపా ఎంపీ పురందేశ్వరి అన్నారు. లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్వహించిన చర్చలో ఆమె మాట్లాడారు.
"ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన ప్రక్రియ అరాచకంగా జరిగింది. ఆనాడు చర్చ లేకుండానే రాష్ట్ర విభజన చేశారు. పార్లమెంట్‌లో లైట్లు, కెమెరాలు ఆపి బిల్లు పాస్ చేశారు. చట్టాన్ని గౌరవించి విభజనను ప్రజలు అంగీకరించారు. ఆ తర్వాత ఏపీకి రాజధాని అవసరం వచ్చింది. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ పాలన ప్రారంభమైంది. విభజన ఆగ్రహం నుంచి రాజధాని అమరావతి పుట్టింది. రాజధానికి 29వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములిచ్చారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక అమరావతి భవితవ్యం అంధకారంలో పడింది. త్యాగం చేసిన రైతుల పట్ల గత ప్రభుత్వం అమానుషంగా ప్రవర్తించింది" అని పురందేశ్వరి అన్నారు.

## ఇది అమరావతి విజయం..

మొదటిపేజీ తరువాయి
"ఒకే రాష్ట్రం- ఒకే రాజధాని నినాదంతో, అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో.. రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ ఏపీ అసెంబ్లీ ఇటీవల ఏకగ్రీవ తీర్మానం చేసింది. తాజాగా అమరావతికి చట్టబద్ధత బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి, ఆమోదించడం కోట్లాది ప్రజలు గర్వించదగ్గ సందర్భం. కేంద్ర ప్రభుత్వానికి, మద్దతుగా నిలిచిన పార్టీలకు కృతజ్ఞతలు. ఇది ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్ష. ఇది అమరావతి విజయం.. ఏపీ ప్రజల విజయం.. రైతుల త్యాగాలకు లభించిన దైవ ఆశీస్సులు.. శాంతియుత పోరాట ఫలితం" అని మంత్రి లోకేశ్ 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.
ఆ చర్చ చూస్తుంటే.. రోమాలు నిక్కబొడుచుకున్నాయ్
"అమరావతికి చట్టబద్ధత బిల్లుపై పార్లమెంటులో జరిగిన చర్చను టీవీలో వీక్షించాను. ఇది ఉత్కంఠ రేపింది. అమరావతి చరిత్ర, సంస్కృతి, ఆవశ్యకతను సభ్యులు వివరిస్తుంటే.. ఒక ఆంధ్రుడిగా రోమాలు నిక్కబొడుచుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం, దేశంలోని వివిధ పార్టీలు మద్దతుగా నిలవడం ఐదుకోట్ల ఆంధ్ర ప్రజల ఆకాంక్షకు అద్దం పట్టింది. ఈ చర్చలో పాల్గొనకుండా వైకాపా సభ్యులు వాకౌట్ చేయడం వారి ద్రోహబుద్ధికి నిదర్శనం. జగన్ ఎన్ని జన్మలెత్తినా అమరావతిలో ఒక్క ఇటుకనూ తాకలేరు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధినీ ఆపలేరు" అని పేర్కొన్నారు.

## పులి సంచరిస్తోందని తెలియక.. చిక్కుకున్న 50 మంది సందర్శకులు

మొదటిపేజీ తరువాయి
దేవీపట్నం మండలం రామదుర్గం కొండల్లో పెద్ద పులి సంచారం కలకలం రేపుతోంది. ఈ విషయం తెలియక.. రాజానగరం మండలానికి చెందిన సుమారు 50 మంది సందర్శకులు ఆ ప్రాంతంలో విహారయాత్రకు వెళ్లారు. అక్కడ పులి సంచారంతో సందర్శకులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.
ఈ విషయంపై ఎంపీ పురందేశ్వరి కార్యాలయ సిబ్బంది.. వెంటనే జిల్లా కలెక్టర్, డీఎఫ్‌వోకు సమాచారం అందించారు. దీంతో సందర్శకులను సురక్షితంగా తీసుకొచ్చేందుకు అటవీశాఖ బృందాలు రంగంలోకి దిగాయి. గత 5 రోజులుగా దేవీపట్నం మండలం గోదావరి తీరంలోనే పులి తిరుగుతోంది. దీనిపై ఎప్పటికప్పుడు అటవీ శాఖ అధికారులు సమాచారం అందిస్తున్నారు. అయితే, ఈ విషయం తెలుసుకోకుండా సందర్శకులు రామదుర్గం కొండకు వెళ్లి చిక్కుకుపోయారు.

## కాంగ్రెస్ 'యువరాజు'కు వందోసారి కూడా ఓటమి తప్పదు: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి
అస్సాంలో భాజపా మూడోసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ని ఉద్దేశిస్తూ.. 'ఆ పార్టీ యువరాజుకు వందోసారి కూడా ఓటమి తప్పదు' అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మోదీ అస్సాంలో పర్యటించారు. ఈ సందర్భంగా గోగముఖ్‌లో జరిగిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు.
'అస్సాం మాజీ సీఎం సర్బానంద సోనోవాల్ నాయకత్వంలో, ప్రస్తుత సీఎం హిమంత బిశ్వశర్మ నాయకత్వంలో రాష్ట్రం చాలా అభివృద్ధి చెందింది. ఈసారి కూడా ఎన్డీయే ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం ఖాయం. అలాగే కాంగ్రెస్ కూడా వరుసగా మూడోసారి ఓటమి చవిచూడాల్సి వస్తుంది. ఆ పార్టీ యువరాజుకు వందోసారి కూడా ఓటమి తప్పదు' అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) విభజన విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం భాజపా విడుదల చేసిన మ్యానిఫెస్టో గురించి ప్రధాని ప్రస్తావించారు. అస్సాంలో ఉమ్మడి పౌర స్మృతి ని అమలుచేస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆదివాసీల హక్కులను కాపాడతామన్నారు.
తేయాకు తోటలో మోదీ సెల్ఫీ
అంతకుముందు దిబ్రుగఢ్ జిల్లాలోని ఒక తేయాకు తోటను ప్రధాని మోదీ సందర్శించారు. అక్కడి మహిళా కార్మికులతో కలిసి తేయాకు ఆకులను కోశారు. వారితో సెల్ఫీలు కూడా దిగారు. ఈ ఫొటోలను మోదీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.

# నేటి నుంచి భూభారతి అమలు

మొదటిపేజీ తరువాయి
తెలంగాణలో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి,నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి అమలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై



బుధవారం అధికారులతో మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు . ఈ సందర్భంగా భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలోనే భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే నక్ష లేని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, భూధార్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఒక్క క్లిక్‌తో రైతుల భూములకు సంబంధించిన పూర్తి సమాచారం లభించేలా పోర్టల్‌ను రూపొందించామని, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు పొందవచ్చని చెప్పారు. ధరణిలో 36 మాడ్యూల్స్ ఉండగా.. వాటి గందరగోళానికి చెక్?పెడుతూ భూభారతిలో అన్నింటినీ ఒకే చాప్టర్ కిందకు తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు.

# ట్రంప్ చితిమంటల్లో ప్రపంచం విలవిల

మొదటిపేజీ తరువాయి
అప్పుడు జనం నిరాశతో లొంగిపోతారనే అమెరికా అనుసరిస్తున్న విధానం ప్రపంచ దేశాలకు గుదిబండగా మారాయి. అమెరికా అడుగుజాడల్లో నడుస్తున్న ఇజ్రాయిల్ కూడా రెచ్చిపోవడం దారుణం. ఇదే క్రమంలో భారత ఆర్థిక వ్యవస్థ దిగజారుతుండటం ఆందోళనకరం. మన ఆర్థిక వ్యవస్థ త్వరలోనే ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకుంటుందన్న మోడీ లక్ష్యానికి గండిపడినట్లే. ఎందుకంటే మన ఆర్థిక వ్యవస్థ కూడా ప్రపంచ దేశాల మీద ఆధారపడి నడుస్తోంది. దీనికితోడు చమురు దిగుమతులపై ప్రభావం కారణంగా దేశంలో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా తయారయ్యింది. చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ 95కి పడిపోయింది. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చేనాటికి 2013లో డాలర్‌తో రూపాయి విలువ పోలిస్తే 62గా ఉండేది. రూపాయి విలువ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరిందని అప్పట్లో నిర్మలా సీతారామన్, మోడీ విమర్శించారు. ఇప్పుడు అంతా బాగుందని పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక మంత్రి ప్రకటించడం విడ్డూరం. డాలర్ పడిపోతున్న సమయంలో సైతం రూపాయి విలువ దిగజారడం, ఆసియా లోనే అత్యంత అధ్వాన స్థితికి చేరుకోవడం కేంద్రం వైఫల్యాన్ని చాటిచెప్పేదే. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ఆర్థిక సూచీల వృద్ధి మందగించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తన తాజా నివేదికలో ప్రకటించింది. వాస్తవానికి యుద్ధం ప్రారంభానికి ముందే మన ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర స్థితిలో ఉంది. దేశీయ ముడి చమురు పరిశ్రమ గత 24 నెలల్లో 20 నెలలు కుంచించుకుపోయింది. ప్రస్తుత ఎల్‌పిజి, పెట్రో ఉత్పత్తుల సంక్షోభానికి, తద్వారా ఆర్థిక రంగానికి ముప్పుగా పరిణమించిందనేది నిర్వివాదాంశం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రెండంకెల స్థాయిలో క్షీణిస్తున్నాయి. ఎగుమతులు గత కొన్ని నెలలుగా 5 శాతం నుండి 7 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేస్తున్నాయి.సరుకుల ఎగుమతులు 0.8 శాతం పతనమై 36.61 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పశ్చిమాసియా సంక్షోభం, అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు భారత తయారీ రంగానికి, ముఖ్యంగా ఐటి, ఫార్మా ఎగుమతులకు గొడ్డలి పెట్టుగా మారాయి. ఉత్పత్తికి డిమాండ్ తగ్గిపోయిందని ఈ గణాంకాలన్నీ చెబుతూనే ఉన్నాయి. కేంద్రం చెబుతున్నట్టు 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశ జిడిపి కనీసం 8 నుండి 9 శాతం స్థిరమైన వృద్ధిని నమోదు చేయాలి. వాస్తవంగా 5 శాతానికి మించదనేది నిపుణుల వాదనగా ఉంది. స్టాక్ మార్కెట్‌కు ఈ యేడాది 'బ్లాక్ ఇయర్'గానే మిగిలిపోయింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. విదేశీ పెట్టుబడిదారులు గత ఏడాది కాలంలో రూ.1.80 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడం మార్కెట్లను అగాథంలోకి నెట్టేసింది. పశ్చిమాసియాలో అమెరికా- ఇజ్రాయిల్ రుద్దిన యుద్ధం మనదేశాన్ని గణనీయంగా దెబ్బతీసింది.ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సామాన్యుల జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.2 శాతానికి ఎగిసి 10 నెలల గరిష్ట స్థాయికి చేరుకోవడం ప్రమాద ఘంటికగా చూడాలి. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ విద్యావంతులకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేక పోతోంది. ప్రభుత్వ విధానాలు కొన్ని కార్పొరేట్ సంస్థల లాభాలకూ, కుబేరుల సంపద పెరుగుదలకూ ఉపయోగపడుతున్నాయి. అసమానతలు తీవ్రమవుతున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం, చిన్న పరిశ్రమలు కునారిల్లడం ఇందుకు నిదర్శనం. వాస్తవ సమస్యలను గుర్తించి పరిష్కరించినప్పుడే దేశానికి నిజమైన ఆర్థిక పురోగతి సాధ్యం. ఇరాన్‌పై దాడుల తరువాత అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. వాటి విలువ ఎంత అన్నది స్పష్టంగా చెప్పలేము. మన దేశంలో రూ.51 లక్షల కోట్లు నష్టపోయినట్లు అంచనా, ఇంకా పతనం కొనసాగితే నష్టాలు పెరుగుతాయి. ఈ ఏడాది చివరి నాటికి అమెరికా మాంద్యంలోకి వెళ్లేందుకు 37 శాతం అవకాశాలున్నట్లు పోలీ మార్కెట్ అంచనా వేసింది. కార్పొరేట్ కంపెనీలు పెరిగిన ఖర్చులను వినియోగదారుల మీద మోపితే ద్రవ్యోల్బణం పెరుగు తుంది, పెట్టుబడులు పెట్టేవారు ఆచితూచి అడుగేస్తారు, నియామకాలు తగ్గిపోతాయి. పశ్చిమాసియా సంక్షోభాన్ని ట్రంప్ ఎలా ముగిస్తాడో తెలియదు. స్వస్థి పలకటం అనివార్యం, అయితే అది అమెరికా నిర్దేశించినట్లు కాదు. ఇప్పుడు ఇరాన్ తన షరతులను ముందుకు తెస్తున్నది, ఇది ట్రంప్ కలలో కూడా ఊహించి ఉండదు.

# అమరావతి బిల్లుకు లోక్‌సభలో ఆమోదం..

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు.. లోక్‌సభలో ఆమోదం పొందడాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఏపీ ప్రజలకు అభినందనలు తెలిపారు. తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలులో కేంద్రం వివక్ష చూపుతోందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. "బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం వంటి హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి" అని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు.

## కాజీపేట కేంద్రంగా నూతన రైల్వే డివిజన్ ఇవ్వాలి.

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణలోని కాజీపేట కేంద్రంగా నూతన రైల్వే డివిజన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. ఈ లేఖను బీఆర్ఎస్ ఎంపీల బృందం దిల్లీలో కేంద్ర మంత్రికి అందించింది."దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్‌పై పనిభారం విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం సికింద్రాబాద్



డివిజన్ ట్రాక్ పరిధి 2,755 కిలోమీటర్లుగా ఉంది. రాబోయే రోజుల్లో వాడి- రాయచూర్, విష్ణుపురం- బీబీనగర్ డబ్లింగ్ పనులు పూర్తయితే.. అది దాదాపు 3,150 కిలోమీటర్లకు చేరుకుంటుంది. భారతీయ రైల్వేల పరిపాలనా ప్రమాణాల ప్రకారం ఒక డివిజన్‌కు ఉండాల్సిన పరిమితి కంటే ఇది చాలా ఎక్కువ.
ఎక్కువ కిలోమీటర్లు, పనిభారం ఉన్నందున సికింద్రాబాద్ డివిజన్ నిర్వహణ అత్యంత సంక్లిష్టంగా మారింది. ఇది రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయడం.. పరిపాలనా సౌలభ్యం, కార్యకలాపాల రీత్యా అత్యంత అవసరం. దీంతో ఉత్తర, తూర్పు తెలంగాణ ప్రాంతాల్లో రైల్వే సేవలు మెరుగుపడటమే కాకుండా, సమతుల్య ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ విజ్ఞప్తికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీలు తెలిపారు.

# సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలుడ యస్ హెచ్.జి గ్రూప్ మహిళలు తయారుచే సే నిత్యావసర సరుకులు భద్రగిరి మార్ట్ ద్వారా ఉత్పత్తిదారుల జీవనోపాధి కి చేయూత.

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 1 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నడుపుకుంటున్న గిరిజన మహిళలు మరియు ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు వారు తయారు చేసే నిత్యవసర సరుకులు మధ్య దళారుల పాలు కాకుండా భద్రగిరి మార్ట్ లో అందించి వారి జీవనోపాధికి చేయూత అందించడానికి భద్రగిరి మార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సేర్ఫ్ సీనియర్ మేనేజర్ భవాని శంకర్ కు తెలిపారు. బుధవారం నాడు భద్రాచలం పట్టణంలోని ఆర్గానిక్ మరియు గిరిజన మహిళలు, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు వారు తయారు చేసి భద్రగిరి మార్టులో ఏర్పాటుచేసిన నిత్యవసర సరుకులను పరిశీలించడానికి వచ్చిన సేర్ఫ్ సీనియర్ మేనేజర్ భవాని శంకర్కు భద్రగిరి మార్ట్ లోని న్యూట్రిషన్ మరియు ఆర్గానిక్ సంబంధించిన ఇతర నిత్యావసర సరుకులను గిరిజన మహిళలు తయారు చేసిన విధానము ఆర్గానిక్ సంబంధించిన ఆహార పదార్థాలు వివరాలు విపులంగా తెలియజేసిన అనంతరం పిఓ మాట్లాడుతూ సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకున్న మహిళలకు మార్కెట్ సౌకర్యం సరిగా లేకపోవడంతో వారు తయారు చేసిన ఆహార పదార్థాలు ఇతర





నిత్యవసర సరుకులు అమ్ముకొని జీవనోపాధి పొందడం సమస్యగా ఉందని కొందరు మహిళలు తన దృష్టికి తీసుకురాగా, వారు తయారు చేసిన పలు రకాల న్యూట్రిషన్ కి సంబంధించిన ఆహార పదార్థాలు, ఆర్గానిక్ ద్వారా పండించిన బియ్యం, పప్పు దినుసులు ఇతర తృణధాన్యాలు సమృద్ధిగా లభిస్తున్నట్టు తెలుసుకొని వారికి సరియైన మార్కెట్ సౌకర్యం కల్పించాలనె దృక్పథంతో ఐ టి డి ఏ యూనిట్ అధికారుల సహకారముతో భద్రగిరి మార్టును ప్రారంభించామని, ప్రజల నుండి కూడా మంచి స్పందన వచ్చిందని ఆయన అన్నారు.

అనంతరం సేర్ఫ్ సీనియర్ మేనేజర్ భద్రగిరి మార్ట్ లోని నిత్యవసర సరుకులను పూర్తిస్థాయిలో పరిశీలించి వాటి తయారీ విధానము గురించి అడిగి తెలుసుకున్న అనంతరం గిరిజన మహిళలు ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలకు మంచి తోడ్పాటు అందించి వారు తయారు చేసిన నిత్యవసర సరుకులు తినుబండారాలు మంచి ప్రాచుర్యం లోకి రావడానికి తప్పకుండా మా సంస్థ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని, భద్రగిరి మార్ట్ ప్రారంభించి గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఐటీడీఏ పీవో కు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.

అనంతరం భద్రగిరి మార్ట్ లో ప్రజలకు అందుబాటులో ఉంచిన ఇతర ఆర్గానిక్ నిత్యవసర సరుకులు ఆహార పదార్థాలు అమ్మకాల గురించి మరియు ప్రజల యొక్క స్పందన ఏ విధంగా ఉన్నదని సంబంధిత భద్రగిరి మార్ట్ సిబ్బందిని అడిగి తెలుసుకుని, నిత్యవసర సరుకులు ప్రజలు కొనుగోలు చేసిన వెంటనే వాటికి సంబంధించిన బిల్లులు అందజేయాలని ర్యాకులలో మాత్రం నిత్యవసర సరుకులు అయిపోయిన కొద్దీ వెంటనే భర్తీ చేయాలని అవసరమైతే అడ్వాన్సుగా సంబంధిత గ్రూపులకు ఆర్డర్ ఇచ్చి సకాలంలో అందించేలా చూడాలని అన్నారు. ప్రజలు అడిగిన ప్రతి వస్తువు దొరికేలా చూడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏపీవో పవర్ వేణు, జేడీఎం హరికృష్ణ, డి ఎం జి సి సి సమ్మయ్య, మేనేజర్ ఆదినారాయణ, జిసిసి మేనేజర్ జయరాజ్, భద్రగిరి మార్ట్ మేనేజర్ భార్గవి, డిపిఎం నర్సయ్య, ఏపీఎం వెంకన్న మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి ప్రజల ఆస్తి హక్కుల కోసం కీలక చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే





**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 0 1**

ఈరోజు మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వక్ఫ్ బోర్డు కార్యాలయం, నాంపల్లి కి వెళ్తున్న సందర్భంగా తార్నాకలోని తెలంగాణ ఆర్కైవల్ సైన్స్ అండ్ మానుస్క్రిప్టాలజీ శాఖను సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్కైవ్స్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ డా. జరీనా పర్వీన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో భాగంగా గెజిట్ నెంబర్ 35 పార్ట్-×× (27-08-1987) మరియు గెజిట్ నెంబర్ 37 పార్ట్-×× (13-09-2001)లకు సంబంధించిన సాఫ్ట్ కాపీలను ఎమ్మెల్యే స్వీకరించారు. సంబంధిత గెజిట్ ధృవీకరించిన సర్టిఫికెట్లు త్వరలో అందజేస్తామని డా. జరీనా పర్వీన్ తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజల ఆస్తి హక్కులు మరియు న్యాయ పరిరక్షణకు అవసరమైన పత్రాలను సమీకరించే దిశగా ఈ చర్యలు కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అవసరమైన ప్రతి ఆధారాన్ని సమకూర్చడానికి తాను కట్టుబడి ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మరియు సిబ్బంది, మల్కాజిగిరి కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య జనరల్ సెక్రటరీ బిటి శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, సంపత్ యాదవ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు

**1 ఏప్రిల్జన సముద్రం, సికింద్రాబాద్ న్యూస్**

మహాలక్ష్మి ఉచిత ప్రయాణం గొప్ప వరం ఆర్టీసీ ప్రయాణంతో మహిళలకు 10 వేల కోట్లు ఆదా మహిళా సాధికారతకు మహాలక్ష్మి కిరీటంతెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ సిటీ ఆర్డినరీ పల్లె వెలుగు మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడంతో భారీగా లబ్ధి చేకూరుతుంది గత నెల 29 నాటికి ఈ పథకం ద్వారా పదివేల కోట్లు అధికారులు తెలిపారు అలాగే 290 కోట్లు ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా సికింద్రాబాద్ ఆర్ బి



ఎస్ బస్టాండ్ లో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాణిగంజ్ డిపో అసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్ ఆలీ గారు మరియు అసిస్టెంట్ ఇంజనీర్ సరిత గారు హాజరు కావడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పథకం ద్వారా మహిళలకు రైతులకు చిరు వ్యాపారులకు ఉద్యోగులకు విద్యార్థులకు లబ్ధి పొందడం ఆనందకరమని తెలిపారు పథకం విజయవంతం కావడానికి ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ల సేవలు అభినందనీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో డిపో తరఫున కొన్ని రూట్లలో ఉన్న ఉత్తమ మహిళలు శ్రీదేవి ట్రైలర్ బండ్లగూడ మల్కాజ్గిరి నవ్య ఐ బి పి మల్కాజ్గిరి ఐశ్వర్య డి.ఆర్.డి.ఎల్ టు కొత్తపేట్ వాగ్విని టీచర్ సనత్ నగర్ టు మలక్ పేట్ క్రాంతి చెంగిచెర్ల టు ముండామార్కెట్ వీరిని ఎంచుకొని రాణిగంజ్ డిపో సి.ఐ మరియు ఎం.ఎఫ్ శ్వేత గారి చేతుల మీదగా బహుమతులు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ మెంబర్ రమాదేవి ఎస్.టి.ఐ హంసమ్మ గారు ఏ.డీ.సీ సజావుద్దీన్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

# అంగన్వాడీ చిన్నారులకు దుస్తుల పంపిణీ: పాల్గొన్న సర్పంచ్ మంగళారం యదయ్య

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 01 చేవెళ్ల, మొయినాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా.**

నక్కలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ మంగళారం యదయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా అందించిన దుస్తులను పాలకవర్గం సభ్యులతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్, వార్డు సభ్యులు మల్లేష్, శ్రావంతి, జీవన్, తేజ శ్రీ, స్వాతి, రవీందర్, అశ్విని, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, అంగన్వాడీ టీచర్ కాంతమ్మ, ఆశా వర్కర్ యాదమ్మ, ఆయా అనసూయతో పాటు



విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామంలో చిన్నారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మంగళారం యాదయ్య సూచించారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పాటశాలలలో 5 వ తరగతి లో ప్రవేశానికి బ్యాటరీ టెస్ట్ ద్వారా ఎంపిక చేయడం జరిగింది భద్రాచలం ఐటీడీఏపీవో బి.రాహుల్.

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 1 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న క్రీడా పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి బాల బాలికలకు బ్యాటరీ టెస్టు నిర్వహించి ఎంపిక చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కిన్నెరసాని, కచేనపల్లి క్రీడా మైదానంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన బాలబాలికలకు తొమ్మిది రకాల బ్యాటరీ టెస్ట్



నిర్వహించి కచేనపల్లి క్రీడా పాఠశాల బాలికలు 40 మంది, కిన్నెరసాని క్రీడా పాఠశాల బాలురు 40 మందిని ఎంపిక చేసి ఐదవ తరగతిలో ప్రవేశం కల్పించడం జరిగిందని అన్నారు. ఈ ఎంపికలు దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, క్రీడల అధికారి గోపాలరావు, ఏ సీఎంఓ రాములు, ఏ ఎస్ ఓ వెంకటనారాయణ, రాంబాబు మరియు 9 మంది పిడి, పి ఈ టి ల సారధ్యంలో ఈ ఎంపిక పోటీలు నిర్వహించి నిష్ణాతులైన బాలబాలికలను తీసుకోవడం జరిగిందని అన్నారు. కిన్నెరసాని క్రీడా పాఠశాల బాలురు 105 మంది, కచేనపల్లి క్రీడా పాఠశాల బాలికలు 72 మంది ఎంపికలలో పాల్గొనగా అన్ని రకాల టెస్టులు నిర్వహించి 40 మంది చొప్పున రెండు పాఠశాలల్లో కలిపి 80 మందిని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.

# బాదితకుటుంబానికి ఆర్థిక సహాయం

**14వ వార్డ్ కౌన్సిలర్ మరియు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బావండ్ల మంజులమధు వారి కుటుంబాన్ని ఆర్థిక సాయం**

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 1**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 15వ వార్డులో నివాసం ఉంటున్న డ్రైవర్ వాజిద్ (52) జడ్చర్ల కోదాడ(167) హైవే రోడ్డులో రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు ఉదయం మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని 14వ వార్డ్ కౌన్సిలర్ మరియు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బావండ్ల మంజులమధు వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపి తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.10వేలను అందజేశారు. పట్టణంలో ఆపదలో



ఉన్న వారిని ఆదుకోవడమే తన ప్రధాన ఉద్దేశం అని వారన్నారు.

# కోతుల కుక్కల బెడద నుండి రాచర్ల బొప్పాపూర్ గ్రామ ప్రజలను రక్షించండి

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1**

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లో వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు కార్యదర్శి పంతులుగారి సంతోష్ సర్పంచ్ ఇల్లందుల గీతంజలి శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ కొండాపురం వెంకటేష్ రెడ్డి పాలకవర్గానికి ఇచ్చారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలు నుండి గ్రామంలో కోతుల కుక్కల దాడిలో అనేకమంది గాయాలు కావడం జరిగింది అలాగే గత నాలుగు రోజుల క్రితం



గాలిపెల్లి దేవవ్వ కోతుల దాడి చేయడంతో బాధితురాలి నడుము విరగడం జరిగింది గతంలో కుక్కల దాడిలో నీరటి విష్ణు ప్రసాద్ లింగమ్మ గారి భాస్కర్ గార్లకు కూడా గాయాలు కావడం జరిగింది ఇంకా అనేక మంది కూడా గాయాలు కావడం జరిగింది కోతులు ఇండ్లలోకి చొరబడి ప్రజల పైన దాడి చేస్తున్నాయి అలాగే కుక్కలు రోడ్ల పైన స్వైర విహారం చేస్తూ ప్రజల పైన దాడి చేస్తున్నాయి కోతుల కుక్కల బెడద నుండి బొప్పాపూర్ గ్రామ ప్రజలను రక్షించాలని గ్రామ సెక్రెటరీ గారికి గ్రామ పాలకవర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ముత్యాల చంద్రారెడ్డి ల్యాగాల సతీష్ చల్ల పద్మ రెడ్డి.బీజేపీ నాయకులు వంగ బాపు రెడ్డి కొండాపురం సత్యం రెడ్డి విభూది హనుమంత్ మారావేణి రంజిత్ కుమార్.బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# జి రాంజి ఉపాధి పథకం పథకం పనులు ప్రారంభం

**జన సముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1**

ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో జి రామ్ జి ఉపాధి హామీ పథకం 2026 నుండి 2027 ఆర్థిక సంవత్సరం వరకు కొత్త పనులు ప్రారంభిచడం జరిగింది ఇందులో భాగంగా సర్పంచ్ కల్లూరి బాపురెడ్డి ఉప సర్పంచ్ ఉడుగుల యాదగిరి మరియ ఫీల్డ్ అసిస్టెంట్ కొలనూరి రామస్వామి మరియు గ్రామ ప్రజలు మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది



# అల్వాల్ డివిజన్లో ఘనంగా మైసమ్మ తల్లి పూజా కార్యక్రమం

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 01**

ఈరోజు అల్వాల్ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్లో శ్రీ మైసమ్మ తల్లి మండల పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని, ప్రజల



సంక్షేమం, శాంతి సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శాలంరెడ్డి నరసింహ యాదవ్, యాదగిరి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వినయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు నేమురి శ్రీధర్ గౌడ్, యాదగిరి గౌడ్, సెంథిల్, సాజిద్, అరవింద్, సంపత్ యాదవ్, రమేష్ మరియు స్థానిక కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాంతీయ దేవాలయాలు సామాజిక ఐక్యతకు ప్రతీకలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత మరియు భక్తి భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

# గుంజీలు తీసిన ఆ ఐఏఎస్ రాజీనామా

ఉత్తర్ప్రదేశ్లో కొంతకాలం క్రితం ఐఏఎస్ అధికారి రింకూసింగ్ రాహీ గుంజీలు తీసిన ఘటన చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఆ ఘటన తర్వాత లఖ్నవూలోని రెవెన్యూ కౌన్సిల్కు బదిలీ అయిన ఆయనకు సరైన పోస్టింగ్ ఇవ్వలేదని సమాచారం. ఈ క్రమంలోనే తాజాగా ఆయన రాజీనామా చేసినట్లు తెలిసింది. ప్రజాసేవ చేసేందుకు అవకాశం లభించడం లేదనే కారణంతోనే రింకూసింగ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

2022 బ్యాచ్కు చెందిన రింకూసింగ్ రాహీ.. గతేడాది జులైలో షాజహాన్పుర్ జిల్లా పువాయా పట్టణ సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు (ఎస్డీఎం)గా నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టిన తొలిరోజు కార్యాలయ ఆవరణను, మరుగుదొడ్లను పరిశీలించి అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. అక్కడ సమ్మె చేస్తున్న న్యాయవాదుల బృందం ఎస్డీఎంను కలిసి ప్రస్తుత దుస్థితికి అధికారుల నిర్లక్ష్యం కూడా కారణమని చెప్పారు. వారితో ఏకీభవించిన రింకూసింగ్.. స్వీయ శిక్షగా అందరిముందు గుంజీలు

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేయూత అందిస్తుంది,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్**

ఏప్రిల్ 1, 2026: రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధికి చేయూత అందిస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అలీప్ సంస్థ ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి చేయూత అందిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రాంప్ ప్రాజెక్టు క్రింద స్వయం సహాయక సంఘాలు, స్టార్టప్ లను ఎం ఎస్ ఎం ఈ లుగా మార్చి అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళల సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించి మహిళలకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని






తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు వివిధ వ్యాపారాలు చేసేందుకు గాను రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబ పోషణకు కృషి చేయాలని తెలిపారు. ఎంచుకున్న రంగంలో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి కొరకు చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు విద్యార్థుల దుస్తుల తయారీకి అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో అందించారని తెలిపారు. ఎం ఎస్ ఎం ఈ కార్యక్రమంలో భాగంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహకంలో భాగంగా రాంప్ పథకంలో ఎం ఎస్ ఎం ఈ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, అలీప్ సంయుక్తంగా రాష్ట్రంలోని మహిళల ఆర్థిక స్వావలంబన కృషి చేస్తున్నాయని తెలిపారు. 1 వేయి 500 స్వయం సహాయక సంఘాల మహిళలు, మహిళల నేతృత్వంలో ఉన్న 500 అంకుర సంస్థల అభ్యున్నతి సాధించాలనే సంకల్పంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్, నైపుణ్యాభివృద్ధి శిక్షణ 15 రోజుల పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి.

**•తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 1**

మానుకోట జిల్లా కేంద్రంలోని గాదె రుక్మారెడ్డి ఉన్నత పాఠశాలలో మానుకోట జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ షేరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పెండింగ్ డి. ఎ లను విడుదల చేయాలని పి.ఆర్. సి ని అమలు చేయాలని, అదేవిధంగా అన్ని రకాల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కి, 317 జీవో బాధితులకు 190 జీవో అమలు చేసి వారికి తగిన న్యాయం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా ముడుంబా తిరు వెంకటాచార్యులు, జిల్లా మహిళా కన్వీనర్ గా భోగ నవత, జిల్లా కోశాధికారిగా బొంగోని బాలరాజు, ఉపాధ్యక్షులుగా రాగి సోమనరసయ్యా చారి, జివిలికపల్లి నరహరి, ఎనగాండ్ల నాగిరెడ్డి వనం పద్మ, మాలి బాలాజి, గోనె రమేష్, వామ సంతోష్,




కార్యదర్శులుగా రావుల బుచ్చయ్య, పులిగుజ్జ యాకయ్య, కందగట్ల వెంకటరమణ, వల్లంబట్ల ప్రత్యూష, ఈడియపల్లి రమాదేవి, పర్యావరణ విభాగ్ కన్వీనర్ గా తెమడ హరిబాబు, నూతనంగా ఏర్పడిన కమిటీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన షేర్ కృష్ణారెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు జిల్లా వాణిదేవి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజీరాల నాగరాజు గుడిబోయిన గోపికృష్ణ, బన్ మీద మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిన బండ శ్రీనివాస్ రెడ్డి, మేరుగు రమేష్,చెన్నోజు కళ్యాణ్ , మండల రాజు, తల్లాడ శ్యాంబాబు కందగట్ల వెంకటేశ్వర్లు, గుడిబోయిన మాధవ్, గుజరాతి శివకుమార్, బొజ్జ సురేందర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజలకు పోలీస్ సేవలు చేరువయ్యేలా విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ పక్కాగా అమలు చేయాలి

**•పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు నిరంతరం నిఘా ఉంచాలి**

**•గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలి: జిల్లా ఎస్పీ**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01**

ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు.

కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు.

ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ ( విపిఓ) వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర



నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా బాధితులకు తక్షణ స్పందన ఇవ్వాలని తెలిపారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకోవాలని బ్లూ కోర్టు పెట్రోలింగ్ వాహన సిబ్బందిని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు

**అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలి.**

పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పదిర వద్ద గల ఇసుక రీచ్‌ను తనిఖీ చేసి,ఇసుక తవ్వకాల విధానం,రవాణా అనుమతులు,రికార్డుల నిర్వహణపై అరా తీశారు. అక్రమంగా ఇసుక రవాణా చేసినా నిల్వలు ఉంచినా వారిపై కేసులు నమోదు చేసి సంబంధిత వాహనాలను సీజ్ చేస్తామని ఎస్పీ హెచ్చరించారు

**సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి**

నేరాల నియంత్రణకు, దొంగతనాల నివారణకు, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఎంతో అవసరమని ఎస్పీ గారు తెలిపారు.మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు, వ్యాపారస్తులకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, విస్తృతంగా వాటి ఏర్పాటుకు కృషి చేయాలని ఆదేశించారు.

ఎస్పీ వెంట ఎస్.ఐ రాహుల్ రెడ్డి ఉన్నారు

# నక్కలపల్లిలో వెలుగుల పండగ: 100 వీధి దీపాల ఏర్పాటుకు ప్రారంభం





**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 01 చేవెళ్ల మొయినాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా**

గ్రామ అభివృద్ధిలో భాగంగా నక్కలపల్లి పంచాయతీ మరో కీలక మైలురాయిని చేరుకుంది. గ్రామాన్ని సుందరంగా, సురక్షితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో హెచ్.ఎం.డి.ఏ నిధులతో 100 కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని సర్పంచ్ మంగళారం యదయ్య ఘనంగా ప్రారంభించారు.గ్రామస్తుల సూచన మేరకు, ప్రధాన వీధులతో పాటు చీకటిగా ఉన్న ప్రాంతాల్లో ఈ దీపాలను ఏర్పాటు చేయమన్నారు. దీనివల్ల రాత్రి వేళల్లో ప్రయాణం సురక్షితంగా మారుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగళారం యదయ్య , ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్, వార్డు సభ్యులు మల్లేష్, జీవన్, తేజశ్రీ, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, నాయకులు గౌరి రవి, రాజు గౌడ్, నవీన్, భాను గౌడ్, శ్రీకాంత్, విశాల్, సమీర్, జంగయ్య, సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బార్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణస్వీకారం

**•అసోసియేషన్ అధ్యక్షుడిగా అండేకార్ యాదిలాల్**

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్**


ఆమనగల్లు జూనియర్ కోర్టులోని బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా బుధవారం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూనియర్ సివిల్ జడ్జ్ స్వరూప కాటం గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండవసారి ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా అండేకార్ యాదిలాల్ గారు, ఉపాధ్యక్షుడు శేఖర్. ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్. సంయుక్త కార్యదర్శి మధు గౌడ్. కోశాధికారి మల్లేష్. గ్రంథాలయ సెక్రెటరీ గణేష్ గౌడ్. క్రీడా కార్యదర్శి సంతోష్ కుమార్. కార్యవర్గ సభ్యులు దేవేందర్ గౌడ్. సర్దార్ నాయక్ లు నూతన కార్యవర్గంగా ప్రమాణం చేశారు. ఈ నూతన కార్యవర్గ కార్యక్రమానికి సీనియర్ మరియు జూనియర్






న్యాయవాదులు హాజరై పూలమాలలు, శాలువాలతో నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన అండే కార్ యాదిలాల్ మాట్లాడుతూ తనను ఆదరించి రెండవసారి గెలిపించినందున ఆమనగల్లు బార్ అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా నూతన కోర్టు ఏర్పాటు కోసం. స్థల సేకరణ. కోర్టు నూతన భవన నిర్మాణం. అదేవిధంగా సీనియర్ కోర్టు షాద్నగర్ నుండి మహేశ్వరం కోర్టుకు వచ్చేటట్లు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ. మల్లేపల్లి జగన్. వెంకట్ గౌడ్. లక్ష్మీనారాయణ. వెంకటేష్. రామకృష్ణ. కొప్పు కృష్ణ. మల్లేష్. జగన్ గౌడ్. మహేశ్వర్. నరేందర్. ప్రభు నాయక్. బీక్య నాయక్. రమేష్. శివ శంకర్. శ్రీశైలం. మహేష్. శ్రీనివాస్. శిరీష. శైలజ. ప్రియాంక. సునీత. మమత. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్. సూపరిండెండెంట్ మురళీధర్. కోర్టు సిబ్బంది. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో త్రైత శకం కాలసూచిక





**•డిప్యూటీ కమిషనర్ రాముల సునీత చేతుల మీదుగా ఆవిష్కరణ**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 01(జనసముద్రం)**

హనుమకొండ దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో త్రైత శకం కాలసూచికను డిప్యూటీ కమిషనర్ రాముల సునీత ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, త్రైత శకం కాలసూచికలో ఆధ్యాత్మిక అంశాలను సమగ్రంగా, సరళమైన భాషలో పొందుపరిచినట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు అందించిన జ్ఞానం ఇందులో విశదంగా వివరించబడిందని పేర్కొన్నారు.జీవాత్మ, ఆత్మ, పరమాత్మల విశిష్టతలను స్పష్టంగా వివరిస్తూ, "యుగాది" అనే పదం "ఉగాది"గా ఎలా మారిందో అర్థసహితంగా వివరించారని స్వామివారిని కొనియాడారు.అలాగే చైత్రమాసం నుండి ఫాల్గుణమాసం వరకు తెలుగు సంప్రదాయ కాలమానాన్ని ప్రతిబింబించే విధంగా ఈ కాలసూచిక రూపొందించ బడినందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీ కార్యాలయ సూపరింటెండెంట్ గౌరీ శంకర్, ఏసీ కార్యాలయ సూపరింటెండెంట్ కుమారస్వామి, ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి, సభ్యులు రాకేష్, స్రవంతి, రాణి,క్షేత్రగ్న,దివిజ,తనుష, ఋషి, మోక్షజ్ఞ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ని వెంటనే రద్దు చేయాలి

**•నేడు దేశవ్యాపిత నిరసన దినం బ్లాక్ డే ను పాటించండి**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 1**

మహబూబాబాద్ జిల్లా

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నుండి నాలుగు లేబర్ కోళ్లను అమలు చేయాలని తీసుకువచ్చిన సర్కిలర్ ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నాలుగు లేబర్ కోర్సు రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని నిరసిస్తూ ఈరోజు జాతీయ రాష్ట్రీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా నేడు బయ్యారంలో మెయిన్ రోడ్డు పై మండల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం ఈ



కార్యక్రమం ఉద్దేశించి టి యు సి ఐ రాష్ట్ర నాయకులు బిళ్ళ కంటి సూర్యం ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఎస్కె మదర్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో కార్మికులు సాధించుకున్న చట్టాలను నేడు మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోట్లుగా మార్చి ఈరోజు వాటి అమలుకు పూనుకోవడం చాలా దుర్మార్గమైనదని వారన్నారు దేశంలో 44 కోట్ల మంది సంఘటిత అసంఘటిత కార్మికులు ఉన్నారని వారికి ఎటువంటి హక్కులు సంక్షేమాలు లేవని అన్నారు

# చండీగఢ్ భాజపా ఆఫీస్ వద్ద పేలుడు కలకలం

చండీగఢ్‌లోని భాజపా కార్యాలయం వద్ద పేలుడు సంభవించింది. పార్కింగ్ చేసి ఉంచిన స్కూటీలో పేలుడు జరిగింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. చిన్న పేలుడు వస్తువు విసిరినట్లు అనిపించిందని, ఇది ఆకతాయిల పని




అయి ఉండవచ్చని అనుమానిస్తున్నట్టు సీనియర్ ఎస్పీ కన్వార్‌దీప్ కౌర్ వెల్లడించారు. ఘటనా ప్రదేశాన్ని ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు.. నగరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

# గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించిన

**•మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 1





మహబూబాబాద్ జిల్లా లో రోడ్డుభద్రత, గ్రామ రక్షణ మరియు గంజాయి నిర్మూలనకు కృషి చేస్తూ పోలీసు వారికి సహకరిస్తున్న గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు జిల్లా పోలీస్ శాఖ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్గత రెండు వారాల క్రితం మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు మరియు మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ గారు రోడ్డు భద్రత, ప్రతి గ్రామం/వార్డు సీసీ కెమెరాల పర్యవేక్షణ మరియు గ్రామాలు, వార్డుల్లో గంజాయి నిర్మూలనపై దిశానిర్దేశం చేశారు. ఇందులో భాగంగా ముందస్తుగా మహబూబాబాద్ జిల్లా పరిధిలో ప్రతి మున్సిపాలిటీలో 3 వార్డులు, ప్రతి మండలంలో రెండు గ్రామాలను మొత్తం 42 గ్రామపంచాయతీలు, 13 మున్సిపల్ వార్డులను ఎంపిక చేసుకుని "మన గ్రామం -- మన బాధ్యత" అనే నినాదంతో గ్రామ సర్పంచులు, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది కలిసి గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తే హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా సీఐ, ఎస్ఐ స్థాయి నుండి సిబ్బంది వరకు గ్రామాల వీధి వీధి తిరిగి డోర్ టు డోర్ సర్వే నిర్వహించి ఎన్ని హెల్మెట్లు ఉన్నాయో, ఎంత మంది వాడుతున్నారో గుర్తించి, హెల్మెట్ లేని వారికి పంపిణీ చేస్తున్నారు. ఏప్రిల్ 2వ తేదీ నుండి హెల్మెట్ లేకుండా గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లోకి ప్రవేశం ఉండదని తీర్మానాలు చేస్తున్నారు. "సీసీ కెమెరాల పర్యవేక్షణలో మన గ్రామం" అనే ఆలోచనతో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ముందడుగు వేస్తున్నారు. అదే విధంగా గ్రామాలు, వార్డుల్లో గంజాయి నిర్మూలనకు కృషి చేస్తూ, గంజాయికి అలవాటు పడిన వారిని గుర్తించి వారిలో మార్పు తీసుకురావడానికి పునరావాస కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్పీ సూచనల మేరకు గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకారం అందిస్తూ ఈ కార్యక్రమాలను బలోపేతం చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ--- గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు పోలీస్ శాఖతో కలిసి బాధ్యతగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకుపోవాలని కోరారు. హెల్మెట్ ధరించడం ద్వారా ఒక ప్రాణం కాపాడటం అంటే ఒక కుటుంబాన్ని కాపాడినట్టేనని తెలిపారు. అదే విధంగా సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామాల్లో నేరాలను అరికట్టవచ్చని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు గ్రామాల్లో స్థానం లేదని సర్పంచులు, వార్డు సభ్యులు తీసుకున్న సంకల్పం అభినందనీయమని అన్నారు. గ్రామ భద్రతను తమ బాధ్యతగా తీసుకుని పనిచేయడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. పోలీస్ శాఖకు అండగా నిలిచి, ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, యువత భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ప్రతి సర్పంచ్, వార్డు సభ్యులు అభినందనీయులు. రేపటి తరాలకు సురక్షితమైన, మాదకద్రవ్య రహిత సమాజాన్ని అందించడానికి మనందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి అని పేర్కొన్నారు. పోలీస్ శాఖ తరఫున గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సహకారంతో ఈ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని ఆకాంక్షించారు. అలాగే ఈ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో ముందుకు తీసుకువెళ్లడంలో సీఐలు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది చూపుతున్న కృషి, నిబద్ధత అభినందనీయమని కొనియాడారు. ప్రజలందరూ ఈ నిర్ణయాలను తప్పనిసరిగా పాటించి, హెల్మెట్ ధరించడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ, సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా పోలీస్ శాఖ తరఫున జిల్లా ఎస్పీ డా. శబరీష్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఈ కార్యక్రమాలలో పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లలకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ హృదయపూర్వక కృతజ్ఞతలు

హెల్మెట్ మన రక్షణ -- మన గ్రామ భద్రత మన చేతుల్లోనే"

మన గ్రామం -- మన బాధ్యత"

# ప్రభుత్వ కార్యలయలకై స్థల పరిశీలన

జన సముద్రం ప్రతినిధి పీ శ్రీనివాస్.



బుధవారం ఆమనగల్ పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు. 125 ఎకరాలతో కొత్తగా మంజూరు అయినా పోలీస్ బెటాలియన్ ట్రైనింగ్ సెంటర్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నూతన కోర్టు భవనం కోసం డిగ్రీ కాలేజ్ భవనం కోసం పాలిటెక్నిక్ కాలేజీ భవనం కోసం ఏసీపి ఆఫీస్ కోసం అగ్నిమాపక పోలీస్ స్టేషన్ కోసం స్టేడియం కోసం డంపింగ్ యార్డ్ కోసం పలు ప్రభుత్వ భూములను ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా నరసింహ అధికారులు నాయకులతో కలిసి పరిశీలించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,పార్టీ అధ్యక్షులు వసుపుల మానయ్య,తెల్లమల్ల జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వసుపుల.శ్రీశైలం, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కాలే మల్లయ్య, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ నాయక్, ఒగ్గు మహేష్, విజయ్, ఖాదర్,మెకానిక్ బాబా, ధోని కుమార్, శివ, ఫరీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చల్మెడ దంపతులు

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లారూరల్ ఏప్రిల్ 1



వైభవంగా భీమేశ్వర స్వామి దర్శనం తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ అర్చకులు లోక కల్యాణం కోసం చల్మెడ లక్ష్మీనరసింహారావు దంపతుల ప్రత్యేక పూజలువేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి సన్నిధి బుధవారం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు తన సతీమణి సునీలతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు ఆలయానికి చేరుకున్న చల్మెడ దంపతులకు అర్చకులు ఘనస్వాగతం పలికారు అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు ఆలయ మహా మండపంలో అర్చకులు వారికి వేద మంత్రాలతో ఆశీర్వచనం గావించి స్వామివారి శేష వస్త్రం మరియు తీర్థప్రసాదాలను అందజేశారు లోక కల్యాణం కోసం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి వెంగళ శ్రీకాంత్ గౌడ్ మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ గోలి మహేష్ జోగిని శంకర్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధి, మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,(ఐ.ఏ.ఎస్)**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్





ఏప్రిల్ 1, 2026: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధి, మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల అభివృద్ధి పనులు, తరగతి గదులు, మూత్రశాలలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ తో కలిసి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రక్రియ వేగవంతం చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. కార్యాలయ హాజరు పట్టిక పరిశీలించి సమయపాలన పాటించని 11 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు, ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం మండలంలోని బట్వాన్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 15 రోజుల కార్యచరణలో భాగంగా వైద్య శిబిరం నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. శిబిరానికి వచ్చే ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను ఉచితంగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దండేపల్లి ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా

ఎల్కతుర్తి ఏప్రిల్ 01 (జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గృహాల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. చిర్ర మౌనిక-నాగరాజు దంపతుల ఇంటిలో జరిగిన గృహప్రవేశ వేడుక గ్రామంలో పండుగ వాతావరణన్ని తీసుకొచ్చింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ గోలిపెల్లి సంపత్ తో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిర్ర రాజయ్య, పప్పుల గంగాధర్, పొలాటి రాజేశ్వర్ రావు, కట్కూరి శ్రీలత-శ్రీనివాస్, గొల్లేన రాధిక-ఎల్లయ్యలకు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ కమిటీ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి సహకారంతో సకాలంలో బిల్లులు మంజూరై నిర్మాణ పనులు పూర్తి కావడంతో తమ కలల ఇంటి సాధన జరిగిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోలిపెల్లి సంపత్ మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ, లబ్ధిదారులు సమయానికి గృహ నిర్మాణాన్ని పూర్తిచేసి గృహప్రవేశం చేయడం అభినందనీయమని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు మరింతగా ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, ఇతర లబ్ధిదారులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామమంతా ఆనంద ఉత్సాహాలతో కళకళలాడింది.

# హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ పై సమీక్ష సమావేశం నిర్వహించిన

**•జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.బి.రవి రాథోడ్**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్.01





మహబూబాబాద్, జిల్లా లో జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ, చికిత్స మరియు అవగాహన కార్యక్రమాల పురోగతిపై బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్క లెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో హెచ్ఐవి పరీక్షలు, ఏ ఆర్ టి సెంటర్ల సేవలు, గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి స్క్రీనింగ్, మరియు హెచ్ఐవి వ్యాప్తిని నివారించడానికి తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా చర్చించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మాట్లాడుతూ, హెచ్ఐవి నివారణలో అవగాహన ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ సురక్షిత జీవన విధానాలను పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తక్షణ చికిత్స అందించాలని అధికారులకు ఆదేశించారు. లింక్ వర్కర్స్, సర్వోదయ స్వచ్ఛంద సంస్థ, కోఆర్డినేటర్స్, సమన్వయంతో పనిచేసి హెచ్ఐవి కేసుల గుర్తింపు, చికిత్సలో శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే, యువతలో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అర్జున్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు, నీలిమా శ్వేత,ఆశోక్, సారంగం సిఎస్ఓ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ , కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# గ్రామసభను విజయవంతం చేయాలి...

**•సర్పంచ్ ఉప సర్పంచ్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరునాకి నవీన్**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా...ది:- 2.04.2026 న గురువారం ఉదయం 9.00 గంటలకు నుండి సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో " గ్రామసభ " జరుగును. ఈ యొక్క గ్రామ సభకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు " పాయం వెంకటేశ్వర్లు " ముఖ్యఅతిథిగా హాజరవుతారని,కావున సమితి సింగారం గ్రామపంచాయతీ ప్రజలు ఈ యొక్క గ్రామసభలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అలాగే ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తులను స్వీకరించటం జరుగుతుంది.కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసిన సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు ఉకే కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరునాకి నవీన్.

## క్యాతనపల్లి మున్సిపాలిటీలో పరోక్ష ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,(ఐఏఎస్)

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 01, 2026:**





ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పరోక్ష ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,(ఐఏఎస్) సూచించారు. ఏప్రిల్ 4, 2026న నిర్వహించనున్న పరోక్ష ఎన్నికల దృష్ట్యా బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం, ఎన్నికల వేదికలను స్థానిక ఏసీపీ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నోటీసులను ఎన్నికైన కౌన్సిలర్లకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సిలర్లకు కూర్చునే ఏర్పాట్లు, సమావేశ మందిరంలో సక్రమంగా అమరికలు, భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల సజావుగా జరిగేలా వేదిక, మైక్ వ్యవస్థ, రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు.. అసిస్టెంట్ ఇంజనీర్‌కు ప్రత్యేకంగా సూచనలు ఇస్తూ, ఎన్నికల వేదిక పరిసర ప్రాంతాలలో బారికేడింగ్‌ను సక్రమంగా ఏర్పాటు చేసి అనవసర గుంపులు చేరకుండా చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించి రాకపోకలు సులభంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసి, ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షించాలని తెలిపారు. చట్టం--శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక ఏసీపీ, సీఐలు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, ఎటువంటి అనూహ్య పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, పరోక్ష ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏసీపీ, సీఐ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ ఇంజనీర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ లో చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన బడ్జెట్ సమావేశం

- హాజరైన జిల్లా కలెక్టర్ గారిమ అగ్రవాల్
- పారిశుధ్య పనులు నీటి సరఫరా పకడ్బందీగా చేయాలి
- వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ మెరుగైన సేవలు అందించాలి
- పన్నులు 100 శాతం వసూలు చేయించాలి



వేములవాడ మున్సిపల్ పరిధిలో నిత్యం పారిశుధ్య పనులు నీటి సరఫరా పనులు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం నిర్వహించగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు అందరి సహకారంతో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని నూతన సభ్యులకు అభినందనలు తెలియజేసారు వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు కరెంట్ బిల్లులు రుణాల చెల్లింపు పారిశుధ్య పనులకు చెల్లింపులు ఇతర ఖర్చులు ఉంటాయని తప్పనిసరిగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు నర్సరీల నిర్వహణ మొక్కల పెంపకం సంరక్షణకు ఖర్చు చేయాలని సూచించారు మున్సిపల్ మొత్తం బడ్జెట్ లో 1/3 శాతం విలీన గ్రామాలు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు మున్సిపల్ కార్మికులందరికీ వెంటనే బీమా చేయించాలని కమిషనర్ ను ఆదేశించారు మున్సిపల్ కు రావాల్సిన పన్నులు 100 శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి నీటి పన్ను ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు మున్సిపల్ నిధులతో నిర్మించిన భవానాలు అన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని తడి పొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు తడి చెత్తను ఎరువుగా చేసి విక్రయించాలని పొడి చెత్తను విక్రయిస్తే బల్దియాకు ఆదాయం వస్తుందని తెలిపారు పార్క్ లు వైకుంఠధామాలు పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు వేములవాడ గుడి చెరువు బండ్ పార్క్ ప్రారంభానికి సిద్ధం అవుతుందని నిర్వహణ పక్కాగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వహించాలని సూచించారు నాంపల్లి గుట్టపై ఎయిర్ ఫోర్సు యుద్ధ విమానం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు అధికారులు చూసుకోవాలని తెలిపారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే చేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు

బడ్జెట్ సారాంశం మున్సిపల్ స్వంత నిధుల నుండి అంచనా ఆదాయం రూ17.68 కోట్లు గ్రాంట్ల నుండి వచ్చే అంచనా ఆదాయం రూ 9.00 కోట్లు

మొత్తం అంచనా ఆదాయం రూ 26.68 కోట్లు అంచనా వ్యయం గ్రాంట్లతో సహా రూ 26.05 కోట్లు

మిగులు అంచనా విలువ రూ. 0.60 కోట్లు

సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తహసీల్దార్ జయంత్ కుమార్ కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధికి ప్రజలను రెచ్చగొడుతోంది



గాంధీనగర్‌లో మంగళవారం సామ్రాట్ సంప్రతి మ్యూజియం ప్రారంభం సందర్భంగా ఆచార్య శ్రీ పద్మ సాగర్ సురీశ్వర్జీ మహారాజ్‌తో ప్రధాని మోదీ

థరద్: పశ్చిమాసియాలో యుద్ధం వల్ల తలెత్తిన సంక్షోభ పరిస్థితులను వాడుకుని రాజకీయ లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ పార్టీ యత్నిస్తోందని ప్రధాని మోదీ విమర్శించారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించి పెట్రోల్ పంపుల వద్ద బారులుతీరి నిలబడేలా చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తోందని విమర్శించారు. దేశమంతా ఐక్యంగా నిలవాల్సిన సమయంలో కాంగ్రెస్ నేతలు విభజన రాజకీయాల్లో నిమగ్నమయ్యారని, రాజకీయ రాబందుల్లా కాచుకుని ఉన్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గుజరాత్‌లోని వావ్-థరాద్ జిల్లాలో మంగళవారం నిర్వహించిన సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. భారత్ ఎలాంటి సంక్షోభాన్ని అయినా ఎదుర్కోగలదని ధీమా వ్యక్తం చేశారు. 'యుద్ధంతో యావత్ ప్రపంచం సతమతమవుతోంది. అస్థిరత నెలకొంది. ఇంధన ధరలు పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో దృఢమైన విదేశాంగ విధానం, ప్రజల ఐక్యతతో భారత్ సమర్థంగా వ్యవహరించింది' అని ప్రధాని మోదీ తెలిపారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగినప్పటికీ ఆ ప్రభావం ప్రజలపై పడకుండా చూసేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.

# రామ్మోహన్ నాయుడు చొరవ.. రూ.30 లక్షలు సీఎస్ఆర్ నిధులతో స్కిల్ ల్యాబ్‌ల ఏర్పాటు



శ్రీకాకుళం: విద్యార్థుల చదువుకు మరిన్ని నైపుణ్యాలు అందివ్వాలన్నదే తన లక్ష్యమని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. తాజాగా పియర్సన్ ఇండియా ఎడ్యుకేషన్ సర్వీసెస్ సంస్థ ప్రతినిధులు రామ్మోహన్ నాయుడుతో భేటీ అయ్యారు. వారి కార్పొరేట్ సామజిక భాద్యత (సీఎస్ఆర్) నిధులు జిల్లాలో వినియోగించాల్సిందిగా రామ్మోహన్ నాయుడు వారిని కోరారు. మంగళవారం ఈ నిధుల వినియోగానికి సంబంధించి శ్రీకాకుళం కలెక్టరేట్ కార్యాలయం నుంచి పరిపాలనా ఆమోదం వచ్చింది. ఈ ఉత్తర్వుల ప్రకారం పియర్సన్ ఇండియా ఎడ్యుకేషన్ సర్వీసెస్ సంస్థ నుంచి సీఎస్ఆర్ నిధులు రూ.30 లక్షలు మంజూరయ్యాయి. వీటిని శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌తో పాటు నిమ్మాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్కిల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు కాగ్నో స్పేస్ అనే సంస్థ ఈ రెండు ల్యాబ్‌ల నిర్వహణ చూస్తూ.. విద్యార్థులకు మరిన్ని నైపుణ్యాలు తోడయ్యేలా చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఈ రెండు పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టుగా ఈ స్కిల్ ల్యాబ్‌లు సేవలందించనున్నాయి. భవిష్యత్‌లో మరిన్ని పాఠశాలలకు ఈ కాన్సెప్ట్‌ను విస్తృతం చేసే ఆలోచన చేస్తున్నట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. గతంలో శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను పరిశీలించిన రామ్మోహన్ నాయుడు ఈ పాఠశాలను తాను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో అక్కడి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

## అశ్వాపురంలో అక్రమ ఇటుక బట్టీల దందా ...






- క్రమంగా తగ్గిపోతున్న అడవి విస్తీర్ణం....
- ఎమ్మెల్యే పాయం చొరవతో ఇందిరమ్మ ఇండ్లు.
- ఇటుకలను అధిగదారులకు విక్రయిస్తూ ఇందిరమ్మ ఇండ్లకు తూట్లు పొడుస్తున్న అక్రమ ఇటుక వ్యాపారులు...
- ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం లంచావతారం -- బాల కార్మికులు, అక్రమ కలప నరికివేతపై ప్రజల ఆగ్రహం.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపురం మండలంలో అక్రమ ఇటుక బట్టీల నిర్వహణ కారణంగా అడవులు క్రమంగా క్షీణిస్తున్నాయని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్ట్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల అడవుల నాశనం వేగంగా జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా సీతారాంపురం, కురువ పెల్లి కొత్తూరు బిజీ, భీముని గుండం కొత్తూరు మొండికుంట, గొందిగూడెం, అశ్వాపురం, రామవరం ప్రాంతాల్లో పచ్చి చెట్లను విపరీతంగా నరికి ఇటుక బట్టీలకు ఇంధనంగా వినియోగిస్తున్నారని సమాచారం. ఇటీవల మొండికుంట బీట్ పరిధిలో జామాయిల్ చెట్లను అశ్వాపురం సెక్షన్ బీట్ పరిధిలో చెట్లును, నరికివేత, సీతారాంపురం ఇటుక బట్టీలకు పచ్చి కలప రవాణా వంటి ఘటనలు స్థానికులను కలవరపరుస్తోంది. అక్రమంగా అడవులను ఆక్రమించి దాదాపు 20 ఎకరాల ఫారెస్ట్ భూమిలో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు లేకుండా సింగరేణి బొగ్గు వినియోగం, చెరువు మట్టిని అక్రమంగా తవ్వకం చేయడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందని ప్రజలు చెబుతున్నారు. ఇంకా ఇటుక బట్టీలలో బాల కార్మికులను పని చేయించడం, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుండి వలస వచ్చిన ఆదివాసీలను కనీస సౌకర్యాలు లేకుండా పని చేయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిరుపేదలకు ఆశించిన స్థాయిలో నిర్మించి ఇవ్వలేదు. నిరుపేదలకు ఆశించిన స్థాయిలో అందించలేదు దాని కారణంగా ఇటుకలకు డిమాండ్ ఉండేది కాదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పినపాక నియోజకవర్గంలో ఆదివాసి గిరిజన ప్రాంతం కావడంతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పట్టుబట్టి వెనుకబడిన గిరిజన ప్రాంతానికి అధిక మొత్తంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఒప్పించి మరి అదనంగా ఇల్లు మంజూరు చేయించడంలో సక్సెస్ అయ్యారు ఎమ్మెల్యే పాయం. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో వేల సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లు నిరుపేద లబ్ధిదారులకు కేటాయించింది. ఇప్పటివరకు బాగానే ఉన్నా, ప్రభుత్వ లక్ష్యాలను నీరుగార్చే విధంగా అశ్వాపురం మండలంలోని అనుమతులు లేని ఇటుక బట్టీలు ప్రభుత్వ ప్రాధాన్యతలను నీరుగార్చే విధంగా అమాయక ప్రజలను క్యాష్ చేసుకునే విధంగా ఏజెన్సీ ప్రాంతంలో కొందరు అక్రమ ఇటుక వ్యాపారులు గిరిజనేతరులు సిండికేట్గా ఏర్పడి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ఉద్దేశంతో ఇటుక రేట్ల అమాంతంగా రెండింతలు పెంచేసి పైశాచిక ఆనందం పొందుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతూ అమాయక ప్రజల నడ్డి విరుస్తున్నారని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తూ తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఊరు ఊరు వాడ వాడ ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి పేదింటి సొంతింటి కలను సహకారం చేస్తున్నడంతో అదే అదునుగా భావించిన ఇటుక మాఫియా రెక్కలు వచ్చి అమాంతం ఇటుక రేటు పెంచేశారు. ధరలు కూడా అమాంతం పెరిగి సాధారణ ప్రజలకు భారంగా మారాయి. పెరిగిన ఇటుక రేటుతో ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు.

అధికారులు కేవలం చిన్నచిన్న కేసులు నమోదు చేసి వదిలేస్తున్నారని, కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. అక్రమ ఇటుక బట్టిల వ్యాపారులకు అధికారులకు మధ్య ఒప్పందాలు కుదిరి మంచి వాతావరణం ఉందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వానికి ఎటువంటి రాయల్టీ చెల్లించకుండా అనుమతులు లేకుండా నడుస్తున్న ఇటుక బట్టీల కారణంగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా చిల్లు పడుతుంది. అనేక ఫిర్యాదులు వెల్లువెత్తిన అనేక వార్తా కథనాలు ప్రచురితమైన ఏమి సంబంధం లేనట్టు అనుమతులు లేని ఇటిక బట్టీలపై చర్యలు తీసుకోకుండా రెవెన్యూ శాఖ చూస్తూ ఉండడం కొసమెరుపు.

**ప్రజల డిమాండ్:**

అక్రమ ఇటుక బట్టీలను తక్షణమే మూసివేయాలని, అడవులను రక్షించాలని, బాల కార్మికులను రక్షించాలని మరియు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్థానికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## అనారోగ్యంతో చనిపోయిన శ్యామల శేషమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు.



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపురం మండలం సీతారామపురం గ్రామానికి చెందిన శ్యామల పిచ్చిరెడ్డి, సతీమణి శ్యామల శేషమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకుని బుధవారం ఉదయం ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, ఓరుగంటి రమేష్ బాబు, సర్పంచ్ సబ్కా పిచ్చయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కొర్లకుంట రాంబాబు, నాయకులు కందుల లక్ష్మణ్, కందుల వెంకటేస్వర్లు, లక్ష్మణా చారి, శ్యామల వెంకటరెడ్డి, ాఖ.సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ హరి హర సుతుడు అయ్యప్ప స్వామి వారి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోటు బుక్స్ పంచిన కివ్వాక అయ్యప్ప భక్తులు.



కుక్కునూరు, 1 ఏప్రిల్ 2026 జనసముద్రం ప్రతినిధి మణికంఠ.

ఈరోజు శ్రీశ్రీ హరిహర పుత్రుడు,అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, అన్నదాన ప్రభువు,కన్నెమూల మహా గణపతి అయినా శ్రీ అయ్యప్ప స్వామి వారి జయంతి సందర్భంగా కివ్వాక అయ్యప్ప భక్తులు పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిల్లు, స్వీట్లు పంచి వేడుకలు జరుపుకున్నారు. అయ్యప్ప స్వామి వారు నమ్ముకున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తారని వారిని సహృదయంతో శరణాలు తెలియజేసి పూజించినట్లయితే మనసు పుష్కలంగా ఉంటుందని ఈ సందర్భంగా అయ్యప్ప పూజా విధానాన్ని గుర్తు చేసుకున్నారు.అయ్యప్ప పూజ చేయడం వలన మనసు ఉల్లాసంగా,శరీరం ఆరోగ్యంగా మరియు యోగా కార్యక్రమం చేసినట్టు ఉంటుందని దాని ద్వారా సగటు మనిషి ప్రశాంతంగా జీవించగలడని నమ్ముతున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కివ్వక గురుస్వాములు బట్టు వీరబాబు, నకరికంటి సుబ్బారావు,గాడిద రాఘవులు , మోదంపరుపు వెంకన్న బాబు,ఎర్ర రవీంద్ర,మరియు కివ్వా క ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శివధనుర్భంగాలంకారంలో శ్రీరామచంద్రమూర్తి రాజసం





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 1:

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం శివధనుర్భంగాలంకారంలో శ్రీ కోదండ రాములవారి రాజసం భక్తులకు కనువిందు చేసింది.

ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది.

భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

స్వయంవరం సమయంలో శ్రీరాముడు శివుని విల్లును విరిచి సీతమ్మవారిని వివాహమాడే ఘట్టాన్ని గుర్తుచేసేది శివధనుర్భంగాలంకారం. సీతారాముల కల్యాణం రోజున ఉదయం ఈ అలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు.

ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈఓలు ప్రశాంతి, శివప్రసాద్, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చేగొండపల్లిలో ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి





జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 01,

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, పోలవరం మండలంలోని చేగొండపల్లి గ్రామం వార్డు నెంబర్ 1లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం నిర్వహించారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ జగదీశ్వరి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు, పెన్షన్ అందుకున్న వృద్ధులు, వికలాంగులు ఆనందం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు,ప్రతి అర్హుడికి సమయానికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు, జనసేన నాయకులు సత్తిబాబు, తుర్రము రమేష్ , సచివాలయ సిబ్బంది కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించారు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని గ్రామస్థులు తెలిపారు.

## మైనార్టీ నేతలకు నియామక పత్రాలు అందజేత

మార్కాపురం ఏప్రిల్ 1 (జన సముద్రం న్యూస్)



ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగంలో కీలక నియామకాలు జరిగాయి. జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి చేతుల మీదుగా మైనార్టీ జనరల్ సెక్రటరీగా షేక్ అబ్దుల్లా, మార్కాపురం నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్‌గా షేక్ ఖాసిం వలి లకు నియామక పత్రాలు అందజేశారు.

అదేవిధంగా, కేకేసి మార్కాపురం నియోజకవర్గ అధ్యక్షుడిగా షేక్ ఇమ్రాన్, మార్కాపురం పట్టణ కేకేసి అధ్యక్షుడిగా షేక్ నాగూర్ భాష నియమితులయ్యారు.

ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని నేతలు సూచించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ రెహనా బాను, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బి కొత్తకోట మండలంలో యువకుడు ఆత్మహత్య



జనసముద్రం న్యూస్, మదనపల్లి, 01 ఏప్రిల్ :-

అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లి నియోజకవర్గం బి కొత్తకోట మండలంలో ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు.. మొగసాల మర్రి కి చెందిన సుబ్బారెడ్డి కొడుకు శ్యామ్ రెడ్డి(23) ఇంజనీరింగ్ చదివి ఇంటిపట్టునే ఉంటున్నాడు. ఏం జరిగిందో ఏమో.. తను ఉంటున్న ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబీకులు గమనించి బాధితుడిని వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి శ్యామ్ రెడ్డి దారిలోనే మృతి చెందాడని చెప్పడంతో చేతి కంది వచ్చిన బిడ్డ ఇక లేడని కన్నీరు మున్నీరుగా విలపించారు.

## మదనపల్లె మండలంలో టపాసులు పేలి పూరిళ్ళు దగ్ధం

జనసముద్రం న్యూస్, మదనపల్లి, 01 ఏప్రిల్ :-



మదనపల్లి మండలం వలసపల్లి పంచాయతీ బొగ్గిటివారి పల్లెలో టపాసులు పేలి పూరిళ్ళు దగ్ధం మైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.

## ఇది ప్రజా ప్రభుత్వం సంక్షేమం- అభివృద్ధి రెండింటికి అధిక ప్రాధాన్యం -ఎమ్మెల్యే రోషన్ కుమార్

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్01





చింతలపూడి మండలం వెంకటాద్రి గూడెంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పేడుతున్నారని, అభివృద్ధి సంక్షేమాన్ని అమలు చేసే ప్రజా ప్రభుత్వం తమ కూటమి ప్రభుత్వం అని రోషన్ కుమార్ పేర్కొన్నారు

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 18 నెలలు కాలంలో అన్నినెరవేర్చి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని అన్ని రంగాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు

ప్రజల అవసరాలకు అనుగుణంగా చంద్రబాబు నేతృత్వంలో ప్రజారంజకమైన పాలన అందిస్తున్నామన్నారు

రాష్ట్రంలో సుస్థిరం పాలన ఉంటే అభివృద్ధి అనివార్యమని ప్రజలు గుర్తించాలన్నారు

తాము అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను దశల వారిగా అమలు చేస్తున్నామని ప్రజలు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు

కార్యక్రమంలో అధికారులు మరియు కుటుంబ నాయకులు పాల్గొన్నారు

## నకిలీ విలేఖరులకు చెక్..

### క్యూఆర్ కోడ్ "ప్రెస్" స్టిక్కర్లను ఆవిష్కరించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్

జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఏప్రిల్ 01:



నకిలీ విలేఖరుల అడ్డుకట్టకు జిల్లా పోలీస్ యంత్రాంగం సరికొత్త వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలోని నిజమైన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అభ్యర్థన మేరకు, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు, క్యూఆర్ కోడ్ తో కూడిన ప్రత్యేక 'ప్రెస్' స్టిక్కర్లను సిద్ధం చేయించి, బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. కీలక అంశాలను వెల్లడించారు.. "జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సమన్వయంతో ఈ ప్రెస్ స్టిక్కర్లను రూపొందించాం. స్టిక్కర్ పై విలేఖరి అక్రిడిటేషన్ నెంబర్ వాహన నెంబర్ స్పష్టంగా కనిపిస్తాయి. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే సదరు ప్రతినిధి పేరు, సంస్థ, హోదా, చిరునామా మరియు కలెక్టర్ గారు జారీ చేసిన అక్రిడిటేషన్ నెంబర్ స్పష్టంగా కనిపిస్తాయి."

"ఈ స్టిక్కర్ల ద్వారా నిజమైన విలేఖరులెవరో, నకిలీలెవరో పోలీసులకు మరియు ప్రజలకు సులభంగా అర్థమవుతుంది."

మొదటి విడత అక్రిడిటేషన్లు ఉన్న వారికి స్టిక్కర్లు నేడు పంపిణీ చేశాం. రెండో విడతలో అక్రిడిటేషన్లు పొందనున్న మిగిలిన వారికి కూడా అందజేస్తామని స్పష్టం చేశారు.

"పోలీసులకు అనుమానం వస్తే స్టిక్కర్ స్కాన్ చేసి వివరాలు సరిచూసుకుంటారు. ఎవరైనా నకిలీ క్యూఆర్ కోడ్ ఉపయోగిస్తున్నట్లు తేలితే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం."

"పోలీస్ శాఖ అనుమతి లేకుండా ఇటువంటి స్టిక్కర్లను ఎవరైనా సొంతంగా ముద్రించినా లేదా విక్రయించినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం."

తమ సమస్యను గుర్తించి, త్వరితగతిన స్పందించి ఈ వినూత్న వ్యవస్థను తీసుకువచ్చినందుకు జిల్లా ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎస్పీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ నిర్ణయం వల్ల వృత్తిపరమైన విలువలు పెరుగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ యం. వెంకటాద్రి గారు, ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమరావతి అంశంపై మాజీ సీఎం వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 01,



లోక్ సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించడం ఆశ్చర్యకరమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు,

పారదర్శకంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చెందుతున్న అమరావతిపై అనవసర విమర్శలు చేయడం సరైంది కాదని ఆయన విమర్శించారు, అమరావతి నిర్మాణంపై భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆరోపించడం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఏవైనా అనుమానాలు ఉంటే అసెంబ్లీలో చర్చించాల్సింది పోయి బయట మాట్లాడడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని సూచించారు. అసెంబ్లీలోకి రాకుండా బయట ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని ఆయన అన్నారు, రాష్ట్రానికి రాజధాని అనే భావన రాజ్యాంగంలో లేదని చెప్పడం, మరోవైపు మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకురావడం పరస్పర విరుద్ధమని విమర్శించారు.

మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలిపి కొత్త పేర్లతో సూచనలు చేయడం అసంబద్ధమని వ్యాఖ్యానించారు. జగన్ వ్యవహారం చూస్తుంటే బాధ్యత లేకుండా మాట్లాడుతున్నట్లు అనిపిస్తోందని అన్నారు, ఇక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు, పంచాయతీరాజ్ శాఖకు జాతీయ స్థాయిలో వచ్చిన అవార్డులు కనిపించకపోవడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, "అడవి తల్లి బాట" వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు, ప్రెస్ మీట్‌ల తర్వాత రాష్ట్రాన్ని వదిలి వెళ్లే నాయకులు అభివృద్ధిపై మాట్లాడడం సమంజసం కాదని విమర్శించారు. అమరావతి అభివృద్ధి వేగం పెరుగుతుండటంతో కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారని, పెట్టుబడిదారుల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు, మూడు ప్రాంతాల పేరుతో మళ్లీ రాజకీయ నాటకాలు మొదలుపెట్టడం రాష్ట్రానికి మంచిది కాదని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలను ప్రజలు గుర్తిస్తున్నారని ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు స్పష్టం చేశారు.



# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 1 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి బుధవారం తాడేపల్లిగూడెం వాస్తవ్యులు ఆర్. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు రూ. 1,00,000/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# విద్యుత్ షాక్‌తో కూలీ మృతి



**తూర్పుగోదావరి/సీతానగరం/ఏప్రియల్ 1/జనసముద్రం న్యూస్ :**
మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తగిలి ఓ వ్యవసాయ కూలీ ప్రాణాలు కోల్పోయిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. రామచంద్రాపురం గ్రామానికి చెందిన పిర్ల పోశయ్య (33) ఉదయం పశువుల మేత కోసం వీర్రాజు గారి పొలంలో గడ్డి కోసి, మోపును తలపై పెట్టుకుని కాలువ గట్టుపై నడుచుకుంటూ వస్తుండగా, అది ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలింది. దీంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయంపై మృతుడి భార్య కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ బి వినయ్ ప్రతాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతిడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# వికసిత్ భారత్ - జీ రామ్ జీ పనులు ప్రారంభం

**తూర్పుగోదావరి/సీతానగరం/ఏప్రియల్ 1/జనసముద్రం న్యూస్ :**
2026-27 సంవత్సరానికి సంబంధించి వికసిత్ భారత్ - జీ రామ్ జీ మిషన్ లో భాగంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి.



రఘుదేవపురంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ భారతి, ముగ్గుళ్ళలో ఎపిఓ సత్యవతి పాల్గొని పనులను పర్యవేక్షించారు.
ఈ కార్యక్రమాల్లో సర్పంచులు, కూటమి నాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు మరియు వేతన శ్రామికులు పాల్గొన్నారు.


# టిడిపి కార్యకర్త కుటుంబానికి అండగా జూలకంటి..!



**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01**
పట్టణంలోని 27వ వార్డు నందు నివాసం ఉంటున్న టిడిపి కార్యకర్త షేక్ వహీద్ ( 27 ) మృతి చెందారని తెలుసుకుని వారి కుటుంబానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. మట్టి ఖర్చులు నిమిత్తం రూ. 10 వేల నగదును మృతుని కుటుంబానికి బుధవారం స్థానిక టిడిపి నాయకులు అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే చెప్పారని ధైర్యం ఇచ్చారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు సయ్యద్ అన్వర్ బాషా, షేక్ అఫ్జల్ భాష, షేక్ జానీ భాష, షేక్ మొహిద్దీన్, సినిమా హాల్ జానీ, ముజాఫర్, రసూల, షేక్ మస్తాన్, ముత్తు ఆలీ, తెలుగుదేశం పార్టీ మైనార్టీ తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పించన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 1 ద్వారకాతిరుమల.**
నల్లజర్ల మండలం తెలికిచర్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు బుధవారం పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులున్నారు.

# ప్రమాదంలో గాయపడిన క్రిష్ణయ్య ను పరామర్శించిన యర్ర గొల్ల రెడ్డెయ్య,పోలి రెడ్డి సుబ్బారెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 1**
లక్కిరెడ్డి పల్లె మండలం కస్తూరాజుగారి పల్లె పంచాయతీ హరిజనవాడ కు చెందిన క్రిష్ణయ్య చెట్టు పైన నుండి పడి గాయపడిన విషయం తెలిసి వారి స్వగృహం వెళ్ళి పరామర్శించి త్వరలోనే పూర్తి స్థాయిలో సంపూర్ణ ఆరోగ్యం తో కోలుకోవాలని ఆకాంక్షించిన అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్ధక వెంకట్రామిరెడ్డి,బడుగు వాసు,ధర్మ రెడ్డి, గురుమూర్తి బాంద్రేవు డాక్టర్ బసిరెడ్డి,మాజీ డీలర్ రామయ్య,వల్లేపు నాగార్జున ఆంజినేయులు, తదితరులు పాల్గొన్నారు

# బడుగు రామాంజినేయులు నూతన గృహ ప్రవేశానికి హాజరైన యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, పోలిరెడ్డి సుబ్బారెడ్డి




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 1**
లక్కిరెడ్డి పల్లె మండలం కస్తూరాజుగారి పల్లె కు చెందిన బడుగు రామాంజినేయులు వారి నూతన గృహ ప్రవేశానికి హాజరైన శుభాకాంక్షలు తెలియచేసిన అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్ధక వెంకట్రామిరెడ్డి, బడుగు వాసు,ధర్మ రెడ్డి, గురుమూర్తి, బాంద్రేవు డాక్టర్ బసిరెడ్డి, మాజీ డీలర్ రామయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చింతాలమ్మ అమ్మవారి "సిరి"



చింతాలమ్మను దర్శించుకున్న జక్కంపూడి విజయలక్ష్మి



చింతాలమ్మను దర్శించుకున్న బిజెపి నాయకులు



చింతామణి దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి వెంకటలక్ష్మి

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 1/ జనసముద్రం న్యూస్ :**
మండలంలోని రఘుదేవపురంలో శ్రీ చింతాలమ్మ అమ్మవారి సిరి మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి, రాజానగరం నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి వేరువేరుగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మట్ట వెంకటేశ్వరావు, మద్దాల ఏసుపాదం, గెద్దాడ త్రిమూర్తులు, రాపాక వెంకటలక్ష్మి, గూడపాటి జయరామ్, సాంబెపు బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలో పండగ లా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు

**అక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 1**
ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ లు వాడవాడలో ఒక పండగ వాతావరణం లో పంపిణీ జరపడం ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రగోల రెడ్డయ్య యాదవ్ మరియు మాజీ డిసిసిబి సభ్యులు పోలిరెడ్డి సుబ్బారెడ్డి లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అసెంబ్లీ షఫీ నాయక్ పేర్కొన్నారు బుధవారం లక్కిరెడ్డిపల్లి టౌన్ పరిధిలోని పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పాల్గొన్నారు
**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**
పేదల ఆత్మగౌరవం, సాధికారత, ఆర్థిక భద్రతను లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లపై భారీగా ఖర్చు ఖర్చు చేస్తోందని
పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో సహాయపడే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు మంత్రులు గ్రామస్థాయి కార్యకర్తల వరకు ప్రతి నెలా






వ్యక్తిగతంగా పాల్గొంటున్నారని
ఈ విధంగా పేదలకు సేవ చేయడంలో రాష్ట్రస్థాయి నాయకులనుండి గ్రామస్థాయి కార్యకర్తల వరకు పాల్గొంటున్నారని
ఈ విషయం ఎంతో సంతృప్తకరమైనదని అప్పట్లో ఎన్టీఆర్ పెన్షన్లను 30తో ప్రారంభించగా
ఈ రోజు కూటమి ప్రభుత్వం ₹4,000కి పెంచి, ప్రతిఒక్కరికీ భరోసా
కల్పిస్తోందని అన్నారు
దివ్యాంగులకు 6'000 ఇస్తున్నారని అందుకే పింఛను పంపిణీ కార్యక్రమం దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమంగా కొనసాగుతుందని అన్నారు
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు విజయ భాస్కర్ పఠాన్ సాదుల ఘోర మైనార్టీ నాయకులు ఆరి పుల్ల తెలుగు యువత అధ్యక్షుడు పక్కిరయ్య,చీరల సుధాకర్ యాదవ్ మాజీ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి ఆసుపత్రి అభివృద్ధి డైరెక్టర్ భాస్కర్ రెడ్డి తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఏకల పల్లె క్వారీ వద్ద ఈతకు వెళ్లి 10వ తరగతి విద్యార్థి అదృశ్యం

## విద్యార్థి కోసం గాలింపు చర్యలు చేపడుతున్న లక్కిరెడ్డిపల్లె అగ్నిమాపక సిబ్బంది



**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 1**
రాయచోటి పట్టణం మాసాపేటకు చెందిన జాబిద్ అనే 10 వ తరగతి విద్యార్థి ఉదయం 10వ తరగతి పరీక్ష అనంతరం తోటి విద్యార్థులతో కలసి రాయచోటి వేంపల్లి జాతీయ రహదారి మార్గంలోని ఏకిలపల్లె పై భాగంలో ఉన్న క్వారీ వద్ద ఈతకు వెళ్లిన జాబిద్ అనే విద్యార్థి గల్లంతయినట్లు తోటి విద్యార్థులు, స్థానికులు తెలిపారు. ఫైరోజ్, మాబోన్ ల కు ముగ్గురు పిల్లలు మధ్యలో పిల్లవాడు జాబిద్. మాసాపేట SRR ZP హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్నాడు. పిల్లవాడి ఆచూకీ కోసం గాలింపు చర్యలో అగ్నిమాక సిబ్బంది తలమునకలై ఉన్నారు. తల్లిదండ్రులు బంధువులు పిల్లవాడి ఆచూకీ కనిపించకపోవడంతో శోక సంద్రంలో మునిగిపోయారు.

# కులమత బేధాలు లేకుండా సమిష్టిగా నిర్వహించాలి ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 1 ద్వారకాతిరుమల .**
నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెంలో గోపాలపురం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరమల్ల అనిల్ కుమార్ అధ్యక్షతన నియోజవర్గ స్థాయి ఎస్సీ సెల్ సమావేశం మంగళవారం రాత్రి నిర్వహించారు .
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... బాబు జగజ్జీవన్ రావు ,



జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కులమత బేధాలు లేకుండా సమిష్టిగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.
సమాజంలో సమానత్వం సామాజిక న్యాయం కోసం ఆ మహనీయులు చేసిన కృషి చిరస్మరణీయమని వారి ఆశయాలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు . ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ జడ్పీటీసీ యేపూరి దాలయ్య ,గోపాలపురం ,ద్వారకాతిరుమల ,దేవరపల్లి నల్లజర్ల ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కమిటీ సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో ఎస్సీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం 7 కియోస్క్ మెషీన్లు ఏర్పాటు.

## కియోస్క్ మెషీన్లు ప్రారంభించిన బ్యాంకు అధికారులు,ఆలయ ఈవో

**జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 1 ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కరూర్ వైశ్యా బ్యాంక్ సంయుక్త సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల్లో 100 కియోస్క్ మెషీన్లు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా శ్రీవారి దేవస్థానానికి 7 మిషన్లలను అందజేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం నూతన కియోస్క్ మెషీన్లులను ఆలయ అనివేట్టి మండపంలో ఆలయ ఈవో యర్రం శెట్టి భద్రాజి, కరూర్ వైశ్యా బ్యాంక్ అధికారులు కలిసి మిషన్లను బుధవారం ప్రారంభించారు. ముందుగా అర్చకులు ప్రత్యేక పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి ,రిబ్బన్ కటింగ్ చేశారు. ఈ మిషన్ల వల్ల కలిగే ఉపయోగాలు గురించి ఈవో మాట్లాడుతూ ..క్యూలైన్లో వేచి ఉండే అవసరం లేకుండా ఈ మిషన్ల ద్వారా నేరుగా టికెట్లను పొందవచ్చునని. భక్తులు చేతిలో నగదు లేకపోయినా





డిజిటల్ చెల్లింపులు యూపీఐ/కార్డ్స్ ద్వారా దర్శనం, ప్రసాదం, వివిధ సేవా టికెట్లను సులభంగా పొందడమే కాకుండా సమయం ఆదా చేసేందుకు ఈ సేవలను మొదలుపెట్టారని అన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ పరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. అనివేట్టి మండపం దగ్గర, సమాచార కేంద్రం దగ్గర, కేశఖండన శాల, శ్రీ ధర్మ అప్పారాయ నిలయం దగ్గర, ప్రసాదము కౌంటర్లు దగ్గర, పి ఆర్ ఓ ఆఫీస్ దగ్గర, నిత్య కళ్యాణ మండపం దగ్గర ఏర్పాటు చేశారు. ఈ అత్యాధునిక సౌకర్యాన్ని భక్తులందరూ వినియోగించుకుని శ్రీవారి దర్శనాన్ని సులభతరం చేసుకోవాలని ఆలయ ఈవో, అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో కరూర్ వైశ్యా బ్యాంక్ డెప్యూటీ జనరల్ మేనేజర్, ఎన్ రమేష్, అరవింద్ గణేష్, చీఫ్ మేనేజర్ సి.బి శేఖర్, ఏలూరు బ్రాంచ్ హెడ్ కె .ఫణి కుమార్, ఏ ఈ ఓ మెట్టపల్లి దుర్గారావు, సూపరింటెండెంట్ ఐ.వెంకట రామారావు , డి ఈ సూర్యనారాయణ,ప్రధానఅర్చకులు, వేద పండితులు తదితరులున్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136